కళ్యాణదుర్గంలో పోటెత్తిన ఓటర్లు

- నియోజకవర్గంలో 88.89 శాతం పోలింగ్ నమోదు



కళ్యాణదుర్గంలో ఓటు వేసేందుకు వచ్చిన మహిళలు (ఫైల్)

కళ్యాణదుర్గం: ఇటీవల జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 261 పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 2,30,785 మంది ఓటర్లు ఉండగా.. మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 2,05,143 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. అనంతపురం జిల్లాలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 88.89 శాతం పోలింగ్ నమోదైంది. కాగా.. గత 2019 ఎన్నికల్లో 86.8 శాతం పోలింగ్ నమోదైంది.

పెరిగిన ఓటు శాతం వైఎస్సార్‌సీపీకే అనుకూలం..

గత సార్వత్రిక ఎన్నికల కంటే ఈసారి జరిగిన ఎన్నికల్లో ఓటు శాతం పెరిగింది. రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో లబ్ధి పొందిన లబ్ధిదారులు మరోసారి వైఎస్సార్‌సీపీ వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. దీనికి తోడు ఎన్నికల ముందు కళ్యాణదుర్గంలో ఎన్నికల బస్సుయాత్రకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావడం పార్టీ శ్రేణులు, ప్రజలను మరింత ఉత్సాహ పరిచింది. ఎన్నికల ముందు వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో చెడ్డపేరు తీసుకురావాలన్న ఉద్దేశంతో టీడీపీ వలంటీర్లపై కోర్టులో కేసులు వేయడం వృద్ధులు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు గురికావడానికి చంద్రబాబే కారణమనేలా ప్రజలు విశ్వసించడంతో టీడీపీపై ఆయా వర్గాల్లో వ్యతిరేతత వచ్చినట్లు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. వెరసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలారి రంగయ్య వివాదరహితుడు, అవినీతికి దూరంగా ఉంటూ ఉన్నత విద్యావంతుడు, అందరికీ అందుబాటులో ఉంటాడనే సంకేతం పార్టీ విజయానికి కలిసొచ్చే అంశం.

నియోజకవర్గంలో పోలింగ్ బూత్‌ల వారీగా పోలైన ఓట్లు

సంఖ్య	పోలింగ్ స్టేషన్	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు
1.	తీటకల్లు	681	643
2.	యనకల్లు	342	319
3.	కుర్లగుండ	275	257
4.	రాయలప్పదొడ్డి	648	604
5.	కన్నేపల్లి	1105	1039
6.	బుడిమేపల్లి	1401	1294
7.	గుడిపల్లి	985	912
8.	ముద్దలాపురం	581	537
9.	వేపులపర్తి	1036	899
10.	వేపులపర్తి	1180	998
11.	వేపులపర్తి	1131	973
12.	చెలిమేపల్లి	940	846
13.	గుండిగానిపల్లి	1194	1116
14.	పోలేపల్లి	1212	1038
15.	పోలేపల్లి	1185	1048
16.	కపటనింగనపల్లి	630	590
17.	భైరవానితిప్ప	462	427
18.	భైరసముద్రం	833	802
19.	భైరసముద్రం	684	650
20.	బొమ్మగానిపల్లి	1149	979
21.	ముప్పులకుంట	1129	1071
22.	పిల్లలపల్లి	889	780
23.	పిల్లలపల్లి	911	834
24.	నాగిరెడ్డిపల్లి	681	621
25.	నాగిరెడ్డిపల్లి	678	650
26.	బ్రహ్మసముద్రం	1062	940
27.	బ్రహ్మసముద్రం	665	602
28.	బ్రహ్మసముద్రం	703	632
29.	పడమటి కోడిపల్లి	1216	1101
30.	పొబ్బర్లపల్లి	846	820
31.	ఎరడికెర	992	877
32.	ఎరడికెర	906	804
33.	గొంచిరెడ్డిపల్లి	877	743
34.	పాలవెంకటాపురం	1120	1018
35.	పాలవెంకటాపురం	621	567
36.	మామడూరు	1236	1125
37.	సంతేకొండాపురం	704	666
38.	కోనాపురం	1209	1094
39.	నూగేపల్లి	664	635
40.	హులికల్లు	877	835
41.	విట్లంపల్లి	1035	992
42.	మల్లికార్జునపల్లి	807	768
43.	చాపిరి	1108	1035
44.	చాపిరి	1132	1024
45.	దొడగట్ట	1042	972
46.	దొడగట్ట	1231	1124
47.	గూబనపల్లి	846	793
48.	ఒంటిమిద్ది	912	849
49.	ఒంటిమిద్ది	913	705
50.	ఒంటిమిద్ది	1395	1126
51.	కళ్యాణదుర్గం	1397	1085
52.	కళ్యాణదుర్గం	1306	881
53.	కళ్యాణదుర్గం	845	715
54.	కళ్యాణదుర్గం	991	808
55.	కళ్యాణదుర్గం	1404	1165
56.	కళ్యాణదుర్గం	1079	767
57.	కళ్యాణదుర్గం	1389	1145
58.	కళ్యాణదుర్గం	1260	868
59.	కళ్యాణదుర్గం	1273	934
60.	కళ్యాణదుర్గం	1229	973
61.	కళ్యాణదుర్గం	749	557
62.	కళ్యాణదుర్గం	819	678
63.	కళ్యాణదుర్గం	944	734
64.	కళ్యాణదుర్గం	1137	929
65.	కళ్యాణదుర్గం	983	786
66.	కళ్యాణదుర్గం	989	694
67.	కళ్యాణదుర్గం	1414	1030
68.	కళ్యాణదుర్గం	790	617
69.	కళ్యాణదుర్గం	734	529
70.	కళ్యాణదుర్గం	635	436
71.	కళ్యాణదుర్గం	820	504
72.	కళ్యాణదుర్గం	1392	1072
73.	కళ్యాణదుర్గం	937	784
74.	కళ్యాణదుర్గం	847	693
75.	కళ్యాణదుర్గం	1239	971
76.	కళ్యాణదుర్గం	911	728
77.	బోరంపల్లి	831	662
78.	బోరంపల్లి	866	786
79.	ముదిగల్లు	1301	1192
80.	ముదిగల్లు	1169	1088
81.	గరుడాపురం	921	879
82.	గరుడాపురం	894	807
83.	ఉప్పవంక	535	524
84.	పాపంపల్లి	604	580
85.	మోరేపల్లి	547	539
86.	కొత్తూరు	714	689
87.	కొత్తూరు	832	806
88.	నారాయణపురం	906	800
89.	నారాయణపురం	918	835
90.	మల్లిపల్లి	1091	1025
91.	భట్టువానిపల్లి	884	810
92.	తిమ్మగానిపల్లి	653	615
93.	ఈస్ట్ కోడిపల్లి	979	903
94.	వర్లి	623	585
95.	గోళ్ల	927	870
96.	గోళ్ల	965	902
97.	శీబావి	787	719
98.	నుసికొట్టాల తండా	649	606
99.	మానిరేవు	1118	1049
100.	ఓబుళాపురం	486	454
101.	ఎం.కొండాపురం	936	838
102.	కాపర్లపల్లి	955	861
103.	పులితిమ్మారెడ్డిపల్లి	998	905
104	ముద్దినాయనపల్లి	1287	1131
105.	ఎం. వెంకటంపల్లి	405	363
106.	కురబరహళ్లి	1077	2017
107.	బ్యాద్రహళ్లి	1109	1030
108.	కామక్కపల్లి	694	653
109.	మల్లాపురం	1224	1114
110.	పాలవాయి	773	715
111.	పాలవాయి	780	720
112.	బాలవెంకటాపురం	713	669
113.	బాల వెంకటాపురం	717	653
114.	తిమ్మసముద్రం	1141	1004
115.	దురదకుంట	971	836
116.	దురదకుంట	947	831
117.	మంగళకుంట	815	768
118.	కడదరకుంట	319	290
119.	బచ్చేహళ్ళి	696	638
120.	బచ్చేహళ్ళి	744	691
121.	లింగదీర్లపల్లి	550	522
122.	చింతర్లపల్లి	1311	1204
123.	కరిడిపల్లి	833	791
124.	శెట్టూరు	671	598
125.	శెట్టూరు	657	578
126.	శెట్టూరు	698	621
127.	శెట్టూరు	726	620
128.	శెట్టూరు	572	497
129.	బసంపల్లి	385	372
130.	అయ్యగార్లపల్లి	770	722
131.	అయ్యగార్లపల్లి	764	730
132.	అడవి గొల్లపల్లి	624	594
133.	యాటకల్లు	977	911
134.	యాటకల్లు	867	798
135.	ఐదుకల్లు	822	678
136.	ఐదుకల్లు	831	780
137.	చిన్నంపల్లి	909	834
138.	చిన్నంపల్లి	926	845
139.	ఖైరేవు	717	655
140.	ఖైరేవు	799	749
140.	ఖైరేవు	799	749
141.	మాకొడికి	842	724
142.	మాకొడికి	851	756
143.	చెర్లోపల్లి	1186	1107
144.	మాలనాయకనహళ్ళి	937	881
145.	కనుకూరు	950	877
146.	కనుకూరు	968	907
147.	ములకలేడు	832	736
148.	ములకలేడు	1000	886
149.	ములకనూరు	946	869
150.	పర్లచేడు	1025	935
151.	తిప్పనపల్లి	1374	1169
152.	రంగయ్య పాళ్యం	1140	966
153.	అనుంపల్లి	1265	1129
154.	ముచ్చర్లపల్లి	1054	994
155.	లక్ష్మంపల్లి	899	834
156.	లక్ష్మంపల్లి	791	725
157.	కంబాలపల్లి	543	510
158.	యర్రబోరేపల్లి	879	833
159.	అపిలేపల్లి	1178	998
160.	అపిలేపల్లి	1125	986
161.	అపిలేపల్లి	803	704
162.	బండమీదపల్లి	840	762
163.	బండమీదపల్లి	505	466
164.	తెనగల్లు	1178	1034
165.	తెనగల్లు	1088	979
166.	ఎస్. మల్లాపురం	507	450
167.	ఎనుములదొడ్డి	660	493
168.	ఎనుములదొడ్డి	753	559
169.	ఎనుములదొడ్డి	1115	904
170.	ఎనుములదొడ్డి	1079	877
171.	రుద్రంపల్లి	887	794
172.	రుద్రంపల్లి	880	803
173.	యర్రగుంట	730	666
174.	యర్రగుంట	757	706
175.	కరిగానిపల్లి	861	789
176.	కరిగానిపల్లి	829	734
177.	కుందుర్పి	776	686
178.	కుందుర్పి	767	667
179.	కుందుర్పి	771	655
180.	కుందుర్పి	733	601
181.	కుందుర్పి	977	809
182.	కుందుర్పి	978	790
183.	కుందుర్పి	918	786
184.	మలయనూరు	1076	986
185.	మలయనూరు	1198	1057
186.	మలయనూరు	701	625
187.	శ్రీమజ్జనపల్లి	635	627
188.	వడ్డేపాళ్యం	1005	908
189.	వడ్డేపాళ్యం	988	918
190.	నిజవళ్ళి	1208	1077
191.	నిజవల్లి	916	861
192.	మహంతపురం	1099	1038
193.	మహంతపురం	977	887
194.	బసాపురం	812	725
195.	బసాపురం	500	439
196.	బసాపురం	772	703
197.	అల్లాపురం	930	870
198.	తూముకుంట	733	649
199.	తూముకుంట	582	457
200.	తూముకుంట	1066	973
201.	బెస్తరపల్లి	997	884
202.	బెస్తరపల్లి	1116	1006
203.	బెస్తరపల్లి	835	772
204.	జంబుగుంపల	1351	1251
205.	కెంచంపల్లి	831	784
206.	కెంచంపల్లి	1201	1099
207.	కలిమిగొలిమి	720	685
208.	ములకనూరు	1347	1232
209.	కదిరిదేవరపల్లి	842	766
210.	మర్రిమాకులపల్లి	832	734
211.	గుద్దెళ్ల	1025	899
212.	మర్రిమాకులపల్లి	837	708
213.	తిమ్మాపురం	600	527
214.	తిమ్మాపురం	724	629
215.	తిమ్మాపురం	663	589
216.	తిమ్మాపురం	543	492
217.	జక్కిరెడ్డిపల్లి	784	753
218.	ఓబిగానిపల్లి	1208	1151
219.	బిపార్లపల్లి	921	869
220.	పాళ్లూరు	624	572
221.	పాళ్లూరు	655	574
222.	పి.వెంకటంపల్లి	1288	1112
223.	యర్రమల్లేపల్లి	548	511
224.	చెర్లోపల్లి	526	482
225.	గొల్లపల్లి	473	420
226.	ఒంటారెడ్డిపల్లి	1142	1013
227.	ఒంటారెడ్డిపల్లి	1018	889
228.	కంబదూరు	658	537
229.	కంబదూరు	605	465
230.	కంబదూరు	1179	971
231.	కంబదూరు	789	662
232.	కంబదూరు	721	599
233.	కంబదూరు	677	559
234.	కంబదూరు	636	503
235.	కంబదూరు	811	672
236.	కంబదూరు	665	523
237.	కంబదూరు	752	648
238.	కంబదూరు	646	513
239.	అండేపల్లి	689	633
240.	అండేపల్లి	842	770
241.	మంద	740	693
242.	నూతిమడుగు	704	619
243.	నూతిమడుగు	633	544
244.	నూతిమడుగు	667	585
245.	నూతిమడుగు	590	498
246.	తిప్పేపల్లి	789	715
247.	రాంపురం	779	716
248.	వై.చెన్నంపల్లి	659	591
249.	వై. చెన్నంపల్లి	635	555
250.	కర్తనపర్తి	807	733
251.	కర్తనపర్తి	910	800
252.	డి.చెనంపల్లి	518	481
253.	గూళ్యం	743	713
254.	రాళ్ల అనంతపురం	910	838
255.	రాళ్ల అనంతపురం	843	774
256.	రాళ్లపల్లి	1041	961
257.	చెన్నంపల్లి	1117	1008
258.	చెన్నంపల్లి	1016	941
259.	కురాకులపల్లి	1019	923
260.	కురాకులపల్లి	1044	945
261.	అయ్యంపల్లి	411	373

రేపటి నుంచి పోతులూరి వీరబ్రహ్మంగారి ఆరాధన



వీర బ్రహ్మేంద్రస్వామి మూలవిరాట్

బెళుగుప్ప: మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మం ఆలయంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు ఆరాధన నిర్వహించనున్నట్లు విరుపాక్షేశ్వరస్వామి ఆశ్రమ పీఠాధిపతి ఈశ్వరస్వామి తెలిపారు. శనివారం బ్రహ్మంగారి రథోత్సవం సందర్భంగా గణపతి పూజ, స్వస్తి పుణ్యాహ వచనం, దేవనాంది పూజ, పంచగవ్య, ఋత్విగరణం, నవగ్రహ పూజ, కలశ స్థాపన అనంతరం వీరబ్రహేంద్ర స్వామి, గోవిందమ్మ అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు ఏకవార రుద్రాభిషేకం, హక్షమాలు, రథబలి పూజలు, పూర్ణాహుతి హోమాలు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి భక్త జన సందోహం మధ్య రథోత్సవం కొనసాగతుందన్నారు. ఆలయం వద్ద రెండు రోజులపాటు అన్నదానం నిర్వహిస్తున్నట్లు మఠాధిపతి పేర్కొన్నారు.

ఘనంగా సర్ ఆర్థర్ కాటన్ జయంతి



సర్ ఆర్థర్ కాటన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో బుధవారం సర్ ఆర్థర్ కాటన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ఎర్రిస్వామి ఆధ్వర్యంలో సర్ ఆర్థర్ కాటన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుడు రాజన్న మాట్లాడుతూ.. గోదావరి నదిని భారతదేశ అన్నపూర్ణగా.. దక్షిణ భారతేశ వర ప్రసాదినిగా మార్చిన ఘనత సర్ ఆర్థర్ కాటన్‌కే చెందుతుందని కొనియాడారు. ప్రజలకు సాగునీరు, తాగునీరు, విద్యుత్ తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంచారని తెలిపారు. మన ప్రాంత ప్రజల సంక్షేమానికి నిస్వార్థంగా కృషి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో మోస్తరు వర్షం

బొమ్మనహాళ్: మండలంలో మంగళవారం రాత్రి మోస్తరు వర్షం కురిసింది. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. 13 మీ.మీ వర్షపాతం నమోదైనట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.

ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరేష్, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయభాస్కర్ తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు కళాశాలలో చేరవచ్చన్నారు. బాలికల జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ కోర్సులు ఉన్నాయన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీతో పాటు ఒకేషనల్ కోర్సులు ఉన్నాయని చెప్పారు.

బల్లిపడిన ఆహారం తిని అస్వస్థత

కూడేరు: ఉదిరిపికొండలో బల్లి పడిన ఆహారం తిని ఓ కుటుంబం అస్వస్థతకు గురైంది. వివరాలు.. గ్రామానికి చెందిన హుసేన్ పీరా కుటుంబం బుధవారం రాత్రి చికెన్ తిన్నారు. కొంత సేపటికే వారు అస్వస్థతకు గురయ్యారు. అనుమానం వచ్చి వంటలను పరిశీలించగా అందులో బల్లి కనిపించింది. వెంటనే హుసేన్ పీరా, భార్య రసూల్ బీ, పిల్లలు అభి బకాష్, జుబీదియా ఉరవకొండలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.

పూర్తయిన వ్యవసాయ గోదాము నిర్మాణం



వజ్రకరూరులో నిర్మాణం పూర్తి చేసుకున్న వ్యవసాయ గోదాము

వజ్రకరూరు: మండల కేంద్రంలో వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రూ.48 లక్షల వ్యయంతో చేపట్టిన వ్యవసాయ గోదాము నిర్మాణం పూర్తయింది. వ్యవసాయ గోదాము పనులు పూర్తి కావడంతో రైతులు పండించిన పంటలను గోదాములో ఉంచుకోవడానికి వినియోగించవచ్చు. ప్రభుత్వంనుంచి సరఫరా అయ్యే విత్తనాలు, ఎరువులు ఇందులోనే నిల్వ చేయనున్నారు. ఈసందర్భంగా వ్యవసాయ సహకారపరపతి సంఘం అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయగోదాము నిర్మాణ పనులు పూర్తికావడంతో రైతులు పండించిన పంటలను గోదాములో ఉంచుకోవచ్చన్నారు. ప్రభుత్వం నుంచి సరఫరా అయ్యే విత్తనాలు, ఎరువులు నిల్వచేయడంతోపాటు బయట వ్యక్తులు ఏదైనా వస్తువులు నిల్వ ఉంచుకోవడానికి అద్దెకు ఇస్తామని తెలిపారు.

మసీదుల్లో ఇస్లామిక్ సమ్మర్ క్యాంపులు



మక్కామసీదులో తరగతులకు హాజరైన చిన్నారులు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని మక్కా మసీదు, జామియా చౌక్ మసీదు, టిప్పు మసీదుల్లో 'మక్తబ్' పేరిట నెల రోజుల పాటు సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఆరేళ్ల నుంచి పదేళ్ల వరకూ చిన్నారులు శిక్షణకు హాజరవుతున్నారు. క్యాంప్ ప్రిన్సిపాల్ ముఫ్తి నూర్ మొహ్మద్, మౌలానా ఏజాజ్ ముస్తఫా మాట్లాడుతూ చిన్నారులకు నైతిక విలువలతో పాటు ఖురాన్‌లోని సూక్తులు, మంచి నడవడికపై శిక్షణ ఇస్తున్నామన్నారు.

కనుల పండువగా పెద్దమ్మ, మారెమ్మ జాతర



కమ్మూరులో బోనాలను తీసుకెళుతున్న గ్రామస్తులు

కూడేరు: కమ్మూరులో గ్రామదేవతలైన పెద్దమ్మ, మారెమ్మ అమ్మవార్ల జాతరను గ్రామస్తులు కనుల పండువగా జరుపుకున్నారు. బుధవారం గ్రామస్తులంతా భక్తి శ్రద్ధలతో మంగళ వాయిద్యాల నడుమ బోనాలతో పెద్దమ్మ ఆలయానికి చేరుకున్నారు. అక్కడ బోనాలలో తెచ్చిన తీపి పదార్థాలను అమ్మవార్లకు నైవేద్యంగా పెట్టారు. ఆలయ అర్చకులు పెద్దమ్మ, మారెమ్మ దేవతలకు క్షీరాభిషేకం చేశారు. తర్వాత వివిధ రకాల పట్టు వస్త్రాలు, పుష్పాలతో విశేషంగా అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పలువురు భక్తులు జంతు బలిదానం ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్న రంగారెడ్డి, గ్రామ పెద్దలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

బాధితుడికి పరామర్శ

విడపనకల్లు: పాలికి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త పెద్దింటి శ్రీనివాసులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గాజుల చిన్న వెంకటేశులు, పెద్ద వెంకటేశులు, విజయ్ భాస్కర్ , వరదారెడ్డి, నాగిరెడ్డి, మనో విశ్వాస్‌రెడ్డి బుధవారం శ్రీనివాసులును పరామర్శించారు. శ్రీనివాసులు ఆరోగ్య పరిస్థితిపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ఫోన్‌లో అడిగి తెలుసుకున్నారు.

నాణ్యమైన మొక్కలు సరఫరా చేయాలి

కళ్యాణదుర్గం రూరల్: రైతులకు నాణ్యమైన మొక్కలు సరఫరా చేయాలని మండల హార్టికల్చర్ అధికారి కృష్ణతేజ సూచించారు. బుధవారం పట్టణంలోని పలు నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీ యజమానులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. నర్సరీల నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. రైతులకు నారు అమ్మిన తరువాత తప్పకుండా రశీదు ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే నర్సరీ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

మూడు మండలాల్లో భారీగా పోలింగ్

- 90 శాతానికి పైగా ఓటింగ్ నమోదు

కళ్యాణదుర్గం: గతంలో ఎన్నడూ లేని విధంగా కళ్యాణదుర్గం రూరల్ మండలంలో 92.35 శాతం, శెట్టూరులో 91.07 శాతం, బ్రహ్మసముద్రంలో 90.76 శాతం పోలింగ్ శాతం నమోదైంది. ఇక్కడ ప్రధాన పార్టీలైన వైఎస్సార్‌సీపీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా తలారి రంగయ్య బరిలో ఉండగా, టీడీపీ తరపున అమిలినేని సురేంద్రబాబు ఉన్నారు.

మండలం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	ఓటింగ్ శాతం
బ్రహ్మసముద్రం	34,763	31,551	90.76
కళ్యాణదుర్గం రూరల్	38,550	35,602	92.35
కళ్యాణదుర్గం అర్బన్	36,322	28,932	79.65
శెట్టూరు	34,331	31,266	91.07
కుందుర్పి	43,944	38,983	88.71
కంబదూరు	42,875	37,963	88.54
మొత్తం	2,30,785	2,04,297	88.52